

బీఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు

## కడియం శ్రీహరి సమక్షంలో బీఆర్ఎస్‌లో కాంగ్రెస్ నాయకుల చేరిక

జఫర్‌గఢ్, నవంబర్ 8 : బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి సమక్షంలో మండలంలోని పలువురు కాంగ్రెస్ నాయకులు బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా హనుమకొండలోని కడియం శ్రీహరి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండలంలోని తిమ్మంపేటకు చెందిన మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తాళ్లపల్లి యాదగిరి స్వామి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. కాగా, కడియం శ్రీహరి వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ శ్రేణులను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఇల్లందుల బేబీ శ్రీనివాస్, సర్పంచ్ మంద మల్లేశం, ఉప సర్పంచ్ రేణుకా సతీశ్, పీఏసీఎస్ డైరెక్టర్ నాగరాజు, మాజీ సర్పంచ్ మంద రాజయ్య, రైతుబంధు సమితి కో ఆర్డినేటర్ మాధవులు, బీఆర్ఎస్ నాయకులు టీ శ్రీనివాస్, స్వామి, పీ శ్రీనివాస్, రమేశ్, స్వామి, నర్సింగోజు స్వామి, సతీశ్, శేఖర్, ప్రభాకర్, శ్రీను, ఇల్లందుల యాదగిరి, రాజు, శంకర్, అనిల్, యాదయ్య, సంతోష్, విజయ్, శ్రీకాంత్ ఉన్నారు.

## నేడు నామినేషన్ వేయనున్న బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 8 : స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్సీ కడియం శ్రీహరి గురువారం నామినేషన్ వేయనున్నారు. మధ్యాహ్నం 2.45 కు నియోజకవర్గ కేంద్రంలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో కడియం నామినేషన్ వేయనున్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఉన్న బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం నుంచి ర్యాలీగా శివాజీ సర్కిల్ వద్దకు చేరుకుంటారు. సాయంత్రం 4 గంటలకు శివాజీ సర్కిల్ వద్ద పబ్లిక్ మీటింగ్‌లో మాట్లాడనున్నారు.

## 'సఖీ' సేవలపై విద్యార్థులకు అవగాహన సదస్సు

ధర్మసాగర్, నవంబర్ 8: మండలంలోని ముప్పారం గ్రామ పరిధి కస్తూర్బా గాంధీ విద్యాలయంలో బుధవారం సఖీ సేవలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సఖీ సెంటర్ అడ్మిన్ హైమావతి మాట్లాడారు. సఖీ సెంటర్ ముఖ్య ఉద్దేశాలు, అందించే సవలపై వివరించారు. సర్వోదయ యూత్ అర్గనైజేషన్, మహిళా అభివృద్ధి శిశుసంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో సఖీ కేంద్రం ద్వారా సవా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. మహిళలకు కౌన్సిలింగ్, వైద్య సహాయం, తాత్కాలిక వసతి, న్యాయ సహాయం, చట్టాలపై అవగాహన ఉండాలన్నారు. ఫోన్ నంబర్ 08702452112 లేదా 181కు కాల్ చేస్తే తక్షణం బాధితులకు సహాయం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో సఖీ సెంటర్ కేస్ వర్కర్ హరిత, వీ స్వర్ణలత, లావణ్య, మాధవి, కేజీబీవీ ప్రత్యేకాధికారి మాధవి, సీఆర్టీసీలు, విద్యార్థులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న హైమావతి

## 'బీజేపీ అభ్యర్థి జీవీఆర్ చేస్తున్న ఆరోపణలు నిరూపించాలి'

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 8 : స్టేషన్‌ఘన్‌పూర్ బీజేపీ అభ్యర్థి గుండె విజయరామారావు తనపై చేస్తున్న ఆరోపణలు నిరూపించాలని నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి పెరుమాండ్ల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తొమ్మిదేళ్లుగా నియోజకవర్గంలో ఉంటూ, సొంత పైసలతో ప్రజల కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటూ పార్టీని అభివృద్ధి చేశానన్నారు. తన తర్వాత బీజేపీలోకి వచ్చిన గుండె విజయరామారావును (జీవీఆర్) స్టేషన్ ఘన్‌పూర్ నుంచి టికెట్ ఆశిస్తున్నారా? అని అడిగితే లేదు నీవు కష్టపడుతున్నావు, టికెట్ నీకే అని అన్నాడని, హైకమాండ్ కూడా టికెట్ ఇస్తానని చెప్పిందన్నారు. కానీ, టికెట్ తెచ్చుకున్న జీవీఆర్‌ను ప్రచారం ఎలా చేద్దాం అని అడిగితే ప్రచారం ఏంటి అంటున్నాడని, నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉన్న తనకు ఎలాంటి ఇన్ఫర్మేషన్ ఇవ్వడం లేదని, ఇంత వరకు తనతో మాట్లాడలేదన్నారు. జీవీఆర్‌ను నేను నాలుగు కోట్లు అడిగానని అక్కడక్కడ ప్రచారానికి వెళ్లి జీవీఆర్‌ను వెంకటేశ్వర్లు రాలేదా? అని అడిగిన బీజేపీ నాయకులతో చెబుతూ తన పరువు తీస్తున్నాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జీవీఆర్‌కు నచ్చిన దేవుడిపై నేను నాలుగు కోట్లు అడిగినట్లు ప్రమాణం చేసి, చెప్పాలన్నారు. ఈ సమావేశంలో వంగ వేణు, పల్లె నాగరాజు, జీ శ్రీను, నల్ల సతీశ్ రెడ్డి, వంగ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించాలి

**గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేసిన నాయకులు, కార్యకర్తలు**

రఘునాథపల్లి, నవంబర్ 8 : స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి గెలుపు కోసం బుధవారం మండలంలోని వెల్ది, అశ్వరావుపల్లి, యాపలగడ్డతండా, కుసుంబాయితండా, జాఫర్‌గూడెం, మంగళిబండతండా, పొట్టిగుబ్బడితండా, దాసన్నగూడెం, మాధారం తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ, అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ ఈ నెల 30న నిర్వహించనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కడియం శ్రీహరి కారుగుర్తుకు ఓటువేసి మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. మూడోసారి సీఎంగా కేసీఆర్‌ను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని దానికి అనుగుణంగా ప్రచారం చేయాలన్నారు. ఇప్పుడు అమలవుతున్న సంక్షేమ పథకాలు మరింతగా పెంపొందిస్తామని ప్రతి పేద కుటుంబానికి రూ.5 లక్షలు, కేసీఆర్ ఆరోగ్య రక్ష రూ. 15 లక్షలకు పెంపుతో ఇతర పథకాలను పెంచనున్నట్లు వారు ఎన్నికల మ్యానిఫెస్టోలోని అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బొల్లం అజయ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వారాల రమేశ్ యాదవ్, యూత్ మండలాధ్యక్షుడు దుబ్బాక హరీశ్‌గౌడ్, సర్పంచ్ ఉమాసత్యనారాయణ, మాజీ ఎంపీపీ వై కుమార్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు నామాల బుచ్చయ్య, ముసిపట్ల విజయ్, వడ్లకొండ శివప్రసాద్, మడ్లపల్లి సునీత, రాజు, ఎండీ యాకూబ్, సృజన్, కిరణ్, ఐలయ్య, రాజయ్య, అన్వేశ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామ అధ్యక్షులు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.



మండెలగూడెంలో ప్రచారం చేస్తున్న రమేశ్‌యాదవ్, బీఆర్ఎస్ నాయకులు

## ప్రచారంలో సోషల్ మీడియా చురుగ్గా పనిచేయాలి

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 8 : బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి భారీ మెజార్టీతో గెలిచేందుకు సోషల్ మీడియా చురుగ్గా పని చేయాలని కడియం యువసేన మండలాధ్యక్షుడు, సోషల్ మీడియా ఇన్‌చార్జి జీడీ ప్రసాద్ అన్నారు. బుధవారం మండలంలోని మీదికొండలో మీదికొండ గ్రామ సోషల్ మీడియా అధ్యక్షుడు కే శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో సోషల్ మీడియాపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు నాగరబోయిన యాదగిరి మాట్లాడుతూ గతంలో కడియం చేసిన అభివృద్ధితో పాటు సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, ఎన్నికల మ్యానిఫెస్టోను గ్రామాల్లోని సోషల్ మీడియా గ్రూపుల్లో పోస్టు చేయాలని కోరారు. కడియం శ్రీహరి భారీ మెజార్టీ గెలుపే లక్ష్యంగా కడియం సోషల్ మీడియా ఇన్‌చార్జిలు, కడియం యువసేన సభ్యులు పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మణెమ్మాయాదగిరి, గ్రామ అధ్యక్షుడు సంజీవ, రైతు బంధు సమితి సభ్యుడు కేశరాజు నరహరి, గ్రామ ఇన్‌చార్జి జోగుకుమార్, ఒర్సు పాపయ్య, శ్రవణ్, రమేశ్, బాలరాజు, సోషల్ మీడియా వారియర్స్ ఆకుల శివశంకర్, అశోక్, వినయ్, శ్రీకాంత్, రాజు, మల్లేశ్, రాజు, అన్వర్, రాజు, రాజాంజనేయులు,రామ్మూర్తి, లక్ష్మణమూర్తి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జీడీ ప్రసాద్

## కిసాన్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌రెడ్డి**

రఘునాథపల్లి, నవంబర్ 8 : మండలంలోని నిడిగొండలో ఈ నెల 10న ఏరువాక కేంద్రం, యాదాంద్రి భువనగిరి, కేంద్రియ పత్తి పరిశోధనా కేంద్రం నాగపూర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించే కిసాన్ మేళాను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. మండల కేంద్రంలో ఆయన బుధవారం మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో వరి, పత్తి, మక్కజొన్న, చిరు ధాన్యాలు, వ్యవసాగులో ఆధునిక పద్ధతులపై రైతులకు అవగాహన కల్పిస్తారని తెలిపారు. నిడిగొండలోని హైదారాబాద్–వరంగల్ జాతీయ రహదారిపై గల హన్‌మాన్ ఆలయం ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ శివ లింగయ్య ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు.

## కడియం గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి



మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజు

ధర్మసాగర్, నవంబర్ 8 : స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ శ్రీహరి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్తా కృషి చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు, మల్లక్‌పల్లె గ్రామ సర్పంచ్ మునిగెల రాజు ముధిరాజ్ సూచించారు. బుధవారం మండలంలోని నర్సింగరావుపల్లె, ఎలుకుర్తి, శాయిపేట, కేశవనగర్, క్యాతంపెల్లి, జానకీపురం గ్రామాల్లో మండల సమన్వయ కమిటీ సభ్యులు గ్రామస్థాయి బూత్ కమిటీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజు మాట్లాడుతూ ఈ నెల 30న నిర్వహించనున్న ఎన్నికల్లో కడియం శ్రీహరి భారీ మెజార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త అంకితబావంతో పని చేయాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోనికి వస్తే చేపట్టబోయే సంక్షేమ పథకాలను ఓటర్లకు బూత్ కమిటీలు వివరించాలన్నారు. ఈ సమావేశంలో మండల సమన్వయ కమిటీ సభ్యులు జడ్పీటీసీ పిట్టల శ్రీలత, చాడ నర్సింహారెడ్డి, కర్ర సోమిరెడ్డి, సత్యనారాయణ, పెసరు రమేశ్, ప్రభుదాస్, కరుణాకర్, కుమార్, విప్లవ్ రెడ్డి, వైస్ ఎంపీపీ రవీందర్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు రజిత, అరుణ, రవీందర్ యాదవ్, శోభ, అవనీజ రెడ్డి, నవ్య, ఎంపీటీసీలు శశిరేఖ, గ్రామ బూత్ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

## ఓటు హక్కుపై అవగాహన కల్పించాలి

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 8 : గ్రామాల్లోని ప్రతి ఓటరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా రామోస్ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ సభ్యులు ఓటర్లకు అవగాహన కల్పించాలని రామోస్ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జనగామ జిల్లా చైర్మన్ మారపాక కుమార్ కోరారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఐదేళ్లకోసారి ఉపయోగించుకునే ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరిస్తూ, ఓటు హక్కు అనేది రాజ్యాంగం ఇచ్చిన హక్కు అన్నారు. ఓటు హక్కును వినియోగించుకునేలా ఫౌండేషన్ సభ్యులు గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. ఓటు ద్వారా సరైన అభ్యర్థిని ఎన్నుకున్నప్పుడే నియోజకవర్గాలు, గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు

## శ్రీహరిని కలిసిన కుడా మాజీ డైరెక్టర్ కుమార్

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 8: స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, కుడా మాజీ డైరెక్టర్, నియోజకవర్గ ఆఫీస్ ఇన్‌చార్జి ఆకుల కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. బుధవారం రాత్రి హనుమకొండలోని కడియం నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జడ్పీ చైర్మన్, జిల్లా పార్టీ అధ్యక్షుడు పాగాల సంపత్ రెడ్డి, బుగులు వెంకటేశ్వర స్వామి, ఆలయ చైర్మన్ శ్రీధర్ రావు, ధర్మసాగర్ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రమేశ్, ధర్మసాగర్ మండల పార్టీ అధ్యక్షుడు రాజు, జఫర్‌గఢ్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు మహేందర్ రెడ్డి, రఘు కడియంను కలిశారు.



కడియం శ్రీహరికి శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ శ్రేణులు